


# ఆట, పాటకు ఆయుధమే గులాబీ జెండా!

- పరాయి పాలనను పాతరేసింది ఇదే జెండా
- ఉమ్మడి పాలనలో పాట పాడాలంటేనే భయానకం
- కేసీఆర్ పార్టీతోనే సాంస్కృతిక పునరుజ్జీవం
- ఆ జెండా నీడలోనే ఆట, పాటలకు ఊపిరి
- రేపటి బీఆర్ఎస్ సభలో ధూంధాంకు రెడీ
- 'నమస్తే తెలంగాణ'తో మాజీ ఎమ్మెల్యే రసమయి



తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో రిహార్సల్ చేస్తున్న కళాకారులతో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి పాలనలో తెలంగాణ పాట పాడాలంటేనే భయానక పరిస్థితులు ఉండేవి.. వాటిని తట్టుకుని పాడితే కేసులు, హత్యలు జరిగేవి.. అలాంటి దశలో ఆట, పాటకు గులాబీ జెండాయే ఆయుధంగా నిలిచింది.. అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్ పునరుద్ఘాటించారు. ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కళా ప్రదర్శనలపై తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో కళాకారుల రిహార్సల్స్‌లో పాల్గొన్న ఆయన శుక్రవారం పలు విషయాలను నమస్తే తెలంగాణతో పంచుకున్నారు. ఆ విషయాలు ఆయన మాటల్లోనే.. ఒకప్పుడు తెలంగాణ పాట, మాట వెక్కిరింతకు గురయ్యేది. తెలంగాణోళ్లను హీనంగా చూసేవాళ్లు. మాట్లాడితే నవ్వుకునేవాళ్లు. సినిమాల్లోనైతే తెలంగాణ మాట, పాట జోకర్లకు వాడి హేళన చేసేవాళ్లు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం పాటలు పాడితే కేసులు పెట్టేవాళ్లు. నక్సలైట్ అని ముద్రవేసి ఎన్‌కౌంటర్ చేసేవాళ్లు. అసలు తెలంగాణ రాష్ట్రం సాకారమనేది ఈ జన్మలో చూడలేమేమో అనేలా అప్పుటి పరిస్థితులు ఉండేవి. కానీ, ఒకే ఒక్కడు.. బక్కపల్చని ధైర్యశాలి.. ఆయనే కేసీఆర్. తెలంగాణ భౌగోళిక పరిస్థితులు, సాంస్కృతిక కళలు, సంప్రదాయాలన్నింటిపై పూర్తి అవగాహనతో ఉన్న ఆయన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించాడు. ఆ పార్టీ గులాబీ జెండా నీడలో తెలంగాణ ఆటలు, పాటలు ఊపిరిపోసుకున్నాయి. కేసీఆర్ అనే వ్యక్తి లేకుండా తెలంగాణ పాట లేదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టాక.. 2002 నుంచి ధూంధాంలు షురూ అయ్యాయి. కేసీఆర్ ఎక్కడ సభ పెట్టినా.. అక్కడ పాట శికం ఊగాలే.. తెలంగాణ ఎందుకు అవసరమో.. తెలంగాణ ఎంత ఘోసపడుతుందో పాట రూపంలో వివరించినం. ఈ ధూంధాంలను కేసీఆరే ప్రోత్సహించేవారు. కళాకారులకు ఎంతగానో గౌరవం ఇచ్చి వారికి ప్రోత్సాహం అందించేవారు. తెలంగాణ పడుతున్న కష్టాలను పాటల రూపంలో ప్రతి పల్లెకు చేరాలని కేసీఆర్ చెప్పేవారు.

**ఎల్కతుర్తిలో విభిన్న కళారూపాల ప్రదర్శన**

ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచే ధూంధాం పండుగ షురూ అవుతుంది. వేదికపై వందలాది కళాకారులు తెలంగాణ ఆట, పాటలను విభిన్న సాంస్కృతిక రూపాల్లో ప్రదర్శిస్తారు. బండెనక బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి.. ఓరుగల్లు సభకు తరలిరా, ఇది తెలంగాణ కోటి రతనాల వీణ నుంచి, సారే కావలంటున్నరే తెలంగాణ పల్లెలోనా.. అన్న పాటల వరకు పెద్ద ఎత్తున కళా రూపాలు ప్రదర్శిస్తారు. వివిధ రూపాల్లో ప్రజల్లో కేసీఆర్‌పై ఉన్న అభిమానాన్ని చాటుతారు. పదేండ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండి కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచేల పాలన అందించారు. కాంగ్రెస్ అధికారలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇంకా ఎటువంటి మేలు ప్రజలకు జరగలేదు. అందుకే మళ్లీ కేసీఆర్ సారే కావాలని జనం కోరుకుంటున్నారు. ఆయా అంశాలపై వివిధ కళారూపాల ప్రదర్శనలు ఉంటాయి.. అని రసమయి బాలకిషన్ నమస్తే తెలంగాణకు వివరించారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగుతున్న రిహార్సల్స్‌లో కళాకారులు మానుకోట ప్రసాద్, పాల్గొన్నారు.

## ప్రతి గడప నుంచి తరలివెళ్లి బీఆర్ఎస్ సత్తా చాటుదాం

**రేపటి రజతోత్సవసభను విజయవంతం చేద్దాం**

**-షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి**

షాబాద్, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి గడప నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లి బీఆర్ఎస్ సత్తా చాటుదామని షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా జీవనం సాగించేలా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు చేపట్టినట్టు గుర్తుచేశారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. సొంత ప్రయోజనాల కోసం పార్టీని వదిలిపోయే వాళ్ల గురించి ఆలోచించాల్సిన అసరంలేదని తెలిపారు. గ్రామాల్లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమి లేదని చెప్పారు.



షాబాద్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

## 'జాతిపిత' పాటను ఆవిష్కరించిన కేటీఆర్

- పాల్గొన్న జగదీశ్‌రెడ్డి, గాదరి కిశోర్

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): 'కేసీఆర్ తెలంగాణ జాతిపిత' పాటను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో విడుదల చేసిన ఈ పాటను మానుకోట ప్రసాద్ రచించారు. సాకేత్ ఆలపించగా, మిథున్ స్వరాలు సమకూర్చగా, అజయ్ డీవోపీ వర్క్ చేశారు. ఈ పాటకు మద్దెల సందీప్ సహకారం అందించారు.



పాదయాత్రను ప్రారంభిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

## వెంకటాపూర్ నుంచి కేసీఆర్ సభకు పాదయాత్ర

- ప్రారంభించిన నియోజకవర్గ ఇన్‌చార్జి నాగజ్యోతి

వెంకటాపూర్, ఏప్రిల్ 25: ములుగు జిల్లా వెంకటాపూర్ నుంచి కేసీఆర్ సభకు పాదయాత్రగా నాయకులు శుక్రవారం బయలుదేరగా, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి జెండా ఊపి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

- **రజతోత్సవ సభకు సైకిల్‌యాత్ర**



బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సూర్యాపేట నుంచి 16 మంది బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు శుక్రవారం సైకిల్‌యాత్రగా బయల్దేరారు. ఈ నెల 27న ఉదయం సభాస్థలికి చేరుకోనున్నారు. - సూర్యాపేట

## న్యాయవాదులు రజతోత్సవంలో భాగంకావాలి

- బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సోమ భరత్

వరంగల్ లీగల్, ఏప్రిల్ 25: రాష్ట్ర సాధనలో కేసీఆర్ వెన్నంటి నిలిచిన న్యాయవాదులు పార్టీ రజతోత్సవ సంరంభంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సోమ భరత్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ పార్టీ ఆఫీసులో వరంగల్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి హాజరయ్యారు. న్యాయవాదులు మౌనంగా ఉంటే అది ఉగ్రవాదానికి మించిన నేరమవుతుందని చెప్పారు.



ఎల్కతుర్తి సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, తదితరులు

## రజతోత్సవ సభకు ప్రజలు దండులావస్తరు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఎల్కతుర్తి, ఏప్రిల్ 25 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు దండులా కదలివస్తారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. ఎల్కతుర్తి సభాప్రాంగణాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడుతూ.. తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడేందుకే కేసీఆర్ నాడు టీఆర్ఎస్‌ను స్థాపించారని చెప్పారు. ఉద్యమం, 10 ఏండ్ల పాలన నెమరువేసుకోవడం, భవిష్యత్ కార్యాచరణను కేసీఆర్ ప్రకటిస్తారని వెల్లడించారు.

**మనందరి పండుగ రజోత్సవం: గంగుల**

బీఆర్ఎస్ రజతోత్సవ సభ రాజకీయ పార్టీ సమావేశం కాదని, రాష్ట్ర ప్రజలందరి పండుగ అని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అభివర్ణించారు. ఎల్కతుర్తి రజతోత్సవ సభా ప్రాంగణాన్ని శుక్రవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కేసీఆర్ లేకపోతే టీఆర్ఎస్ ఏర్పడేది కాదని, టీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదన్నారు.

## మళ్లీ ఆంధ్రాతో కలిపేందుకు కాంగ్రెస్ కుట్రలు

- తిప్పికొట్టనున్న తెలంగాణ ప్రజలు
- ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ భారీ సభ
- తెలంగాణలో ఇంటింటా పండుగే
- మండుతున్న కాంగ్రెస్ నేతల కండ్లు
- బీఆర్ఎస్ నేత గట్టు రామచంద్రరావు



హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రాన్ని మళ్లీ ఆంధ్రాతో కలిపేందుకు ఇక్కడి కాంగ్రెస్ నేతలు పావులు కదుపుతున్నారని బీఆర్ఎస్ నేత గట్టు రామచంద్రరావు ఆరోపించారు. ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు ఎజెండాను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పికొడతారని హెచ్చరించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ భారీ రజతోత్సవ సభ జరుపుకుంటుంటే.. తెలంగాణలోని ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు. కానీ కాంగ్రెస్ నేతలకు మాత్రం కండ్లు మండుతున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రసంగం వినాలని ఎల్కతుర్తికి తండోపతండాలుగా జనాలు తరలివస్తుంటే, కాంగ్రెస్, బీజేపీ నేతలు జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. టీఆర్ఎస్ సభనా? బీఆర్ఎస్ సభనా? అంటూ కాంగ్రెస్ నేతలు హేళనగా మాట్లాడుతున్నారని, మరి ఇప్పుడున్న కాంగ్రెస్.. పాత కాంగ్రెస్ ఒక్కటేనా? అంటూ ప్రశ్నించారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఇంతకు జాతీయ కాంగ్రెస్‌లో ఉన్నారా? ఇందిరా కాంగ్రెస్‌లో ఉన్నారా? అని సందేహం వ్యక్తంచేశారు. కేసీఆర్ తన అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాలని మరో కాంగ్రెస్ నేత అంటున్నారని, అట్లయితే రేవంత్‌రెడ్డి తన సీఎం పదవి నుంచి తప్పుకుంటారా? అని సూటిగా ప్రశ్నించారు. జై సోనియా అని అంటున్న కాంగ్రెస్ నేతలు జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ నేతలకు తెలంగాణపై ఎప్పుడూ ప్రేమ లేదని విమర్శించారు.

## బీఆర్ఎస్ సభపై కుట్రలు

- స్కూలు వాహనాలు వాడవద్దని యాజమాన్యాలకు ఆదేశాలు

మహబూబాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ సభపై రాష్ట్ర ప్రభుత్వం రోజుకో కుట్రకు తెరలేపుతున్నది. తాజాగా మహబూబాబాద్ జిల్లా రవాణాశాఖ అధికారి ప్రైవేటు పాఠశాలల బస్సులను ఇతరత్రా వినియోగించొద్దని ఉత్తర్వులు జారీచేశారు. అలా వినియోగిస్తే అపరాధ రుసుముతో పాటు బస్సులను సీజ్ చేస్తామని, సీటుకు రూ.3285 పన్ను వసూలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆర్టీసీ బస్సులతోపాటు ప్రైవేట్ వాహనాలు, ప్రైవేటు పాఠశాలల బస్సులు మాట్లాడుకున్నారు. ఏ సభ అయినా ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన బస్సులను వాడుకుంటారు. కిరాయి, డీజిల్ ఖర్చులు సంబంధిత పార్టీలు భరిస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుకుంటున్నదని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు.

# నాడు..నేడు..రేపు.. తెలంగాణకు కేసీఆరే రక్షకుడు

- 25 ఏండ్లుగా ఆయన చుట్టే రాజకీయాలు
- తెలంగాణవాదం పరీక్షకు నిలబడ్డ ప్రతీసారి బెబ్బులిలా లేచి గర్జించిన కేసీఆర్
- 'పోరు'సంతకంగా పొత్తుల వ్యూహం
- ఉద్యమ పార్టీగా, అధికార పార్టీగా, ప్రతిపక్షంగా బీఆర్ఎస్‌ది చెరిగిపోని ముద్ర

**2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇలా..**

| | |
|---|---|
| కాంగ్రెస్‌కు వచ్చిన మొత్తం ఓట్లు | 92,33,784 (39.40%) |
| బీఆర్ఎస్‌కు వచ్చిన మొత్తం ఓట్లు | 87,51,391 (37.35%) |
| రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా | 4,82,393 (2.05%) మాత్రమే |

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): నాడు... నేడు... రేపు... తెలంగాణకు రక్షకుడు కేసీఆరే. రెండున్నర దశాబ్దాలుగా, అనేక సందర్భాల్లో ఇది నిరూపణ అవుతూనే ఉన్నది. పాతికేండ్లుగా కేసీఆర్ చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. ఆయన మాట్లాడితే సంచలనం! మాట్లాడకపోతే అంతకన్నా పెద్ద సంచలనం!! తెలంగాణలో ఇప్పుడు ఉద్యమం లేదు, బీఆర్ఎస్ అధికారంలో లేదు. అయినా, రాజకీయాలు కేసీఆర్ చుట్టే పరిభ్రమిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీకి 17 నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి, బీఆర్ఎస్ అధికారం కోల్పోవడానికి మధ్య తేడా 2.05% ఓట్లే! అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రమైన ప్రజాగ్రహాన్ని మూటగట్టుకున్నది. గతంలో మరి ఏ ఇతర ప్రతిపక్ష పార్టీకి దక్కని గౌరవాన్ని అతిస్వల్ప కాలంలోనే ప్రజలు బీఆర్ఎస్‌కు ఇస్తున్నారు. నిజానికి ఇప్పట్లో ఎన్నికలు లేకపోయినా, ప్రజల్లో రోజురోజుకూ ఈ ఆకాంక్ష ద్విగుణీకృతం అవుతుండటం కేసీఆర్ పట్ల తరగని ఆదరాభిమానాలకు నిదర్శనం.

**ఆ పేరే సంచలనం**

నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మొదలుకొని ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డితోపాటు తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వంటి నేతల దాకా.. ఏ ఒక్కరూ.. అనునిత్యం కేసీఆర్ నామస్మరణ చేయకుండా ఉండలేదంటే అతిశయోక్తి కాదు. నాటి నుంచి నేటి దాకా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా.. ఏ మీడియాకు అయినా కేసీఆరే హాట్‌టాపిక్! ఎన్నికల రాజకీయాల్లో బీఆర్ఎస్ అప్రతిహత విజయాలు సాధించినా, విజయం అంచుల దాకా వెళ్లి ఆగిపోయినా, ఆఖరికి ఎన్నికల్లో పోటీచేయకపోయినా గడచిన 25 ఏండ్లుగా కేసీఆర్ పేరులేకుండా రాజకీయాలు సాగలేదు. 2001లో బీఆర్ఎస్‌ను స్థాపించి, స్వరాష్ట్ర సాధన కోసం 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటాన్ని నడిపి, సాధించుకున్న తెలంగాణను దేశం గర్వపడేలా తీర్చిదిద్దిన పదేండ్లూ కేసీఆర్ చుట్టే రాజకీయాలు నడిచాయి. కేసీఆర్... ఉద్యమంలో లక్షల మెదళ్లను ఆలోచింపజేసినా, తన మాటల తూటాలతో మరఫిరంగులు పేల్చినా అవి తెలంగాణ రక్షణ కోసమేనని 25 ఏండ్ల చరిత్ర స్పష్టంచేస్తున్నది.

**పొత్తులను ఒక వ్యూహంగా..**

2001లో బీఆర్ఎస్‌ను స్థాపించి, 2014లో రాష్ట్రాన్ని సాధించే దాకా కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేశారు. పుట్టినగడ్డ విముక్తి కోసం లెక్కలేనన్ని అవమానాలను దిగమింగారు. తెలంగాణ ప్రజల కోసం అనేక సందర్భాల్లో పదవులను గడ్డిపోచల్లా విసిరికొట్టారు. 'తెలంగాణ నినాదం నుంచి నేను తప్పుకుంటే.. నన్ను రాళ్లతో కొట్టి చంపండి' అంటూ పిలుపునివ్వడం కేసీఆర్‌కే సాధ్యమైంది. తెలంగాణకు తాను 'అడ్డమూ కాదు.. నిలువూ' కాదు అన్నవాళ్లతోనే 'జై తెలంగాణ' అనిపించడం.. 'మేం తెలంగాణకు వ్యతిరేకం కాదు' అన్నవాళ్లతోనే 'అనుకూలం' అని లేఖ రాయించడం ఆయన వ్యూహ చతురతకు నిదర్శనం. ఎదుటివారి రాజకీయ అనివార్యతలను తెలంగాణకు అనుకూలంగా మలచి దానినే తెలంగాణకు బలంగా మార్చిన తీరు అద్భుతం. 2004లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొని, అధికారంలోకి వచ్చిన తరువాత పొత్తు ధర్మాన్ని వీడిన కాంగ్రెస్ పార్టీకి, ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో తనదైన శైలిలో జవాబిచ్చారు. తెలంగాణ పదాన్నే అసెంబ్లీలో నిషేధించిన చంద్రబాబుతో 2009తో ఎన్నికల పొత్తుపెట్టుకొని, తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకునే అనివార్యతను టీడీపీకి సృష్టించారు. దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఒప్పుకుంటే తెలంగాణ ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ మెలికపెట్టిన సందర్భంలో, 36 రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు.

**తెలంగాణ వాదానికి పరీక్ష పెట్టిన ప్రతీసారి..**

'అసలు తెలంగాణ వాదమే లేదు' అంటూ సమైక్య పాలకులు రాష్ట్ర సాధన ఉద్యమాన్ని అవహేళన చేస్తున్న దశలో, కేసీఆర్ తన రాజకీయ జీవితాన్నే పణంగాపెట్టిన సందర్భాలు అనేకం. ప్రాథమిక వ్యవసాయ కేంద్రం డైరెక్టర్‌గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన కేసీఆర్.. ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేసి ఏనాడూ ఓటమిని ఎదుర్కోని నాయకుడిగా చరిత్ర సృష్టించారు. తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి తెలంగాణ ప్రజల ఆకాంక్షల ప్రతినిధిగా బయలుదేరారు. 2001లో జరిగిన సిద్దిపేట ఉప ఎన్నికల్లో అద్భుత విజయాన్ని ఆవిష్కరించిన కేసీఆర్.. 2004లో ఒకేసారి సిద్దిపేట ఎమ్మెల్యేగా, కరీంనగర్ ఎంపీగా రెండుచోట్లా విజయం సాధించడం విశేషం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే ఏకైక లక్ష్యంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ఎంపీగా ఢిల్లీకి వెళ్లి, నాటి యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ వచ్చారు. యూపీఏ ప్రభుత్వ కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని చేర్పించారు. అయితే, యూపీఏ ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంభించడంతో కేంద్ర మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేశారు. ఆ తరువాత 2006లో కరీంనగర్ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి, తద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షను దేశవ్యాప్తంగా మరోసారి చాటిచెప్పారు. ఆ తరువాత ఉత్తర తెలంగాణలోని రెండు మూడు జిల్లాలకే తెలంగాణవాదం పరిమితం అంటూ సమైక్య పాలకులు, వారి ప్రలోభాలకు లోనైన స్థానిక నాయకులు చేస్తున్న వాదనలను తుత్తునియలను చేసేందుకు, 2009 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేశారు. అక్కడ ఘన విజయం సాధించారు.

**తెలంగాణ సర్వనామం కేసీఆర్**

'తెలంగాణ అంటే కేసీఆర్... కేసీఆర్ అంటే తెలంగాణ' అన్నట్టుగా పాతికేండ్ల ప్రస్థానమే కాదు.. భవిష్యత్ కూడా ఇదే రీతిన సాగుతుందని 17 నెలలుగా నిరూపితం అవుతూనే ఉన్నది. 'తెలంగాణకు రక్షకుడు కేసీఆరే. రక్షణ కవచం బీఆర్ఎస్సే' అనే నిర్ధారణకు ప్రజలు రావడం ఆయనపై ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనం.

## తెలంగాణ ఆశాజ్యోతి బీఆర్ఎస్

- రాష్ట్ర ప్రజలకు కన్నతల్లిలాంటి పార్టీ అది
- అలాంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత నాలుగు కోట్ల ప్రజలదే..
- అదే మనల్ని కాపాడుతుంది
- తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య స్పష్టంచేశారు. అది తెలంగాణ ప్రజల కన్నతల్లిలాంటిదని, అలాంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలపైనే ఉన్నదని చెప్పారు. 25 ఏండ్లు పూర్తిచేసుకుంటున్న ఇంటి పార్టీని కాపాడుకుంటే అది మనలను కాపాడుతుందని తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు. 'బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటై 25 ఏండ్లు అవుతుంది. నా కన్నతల్లి అంటే నాకెంత గొప్పనో.. రాష్ట్ర సాధన కోసం పెట్టిన ఆ పార్టీ, జెండా అంతే సమానమైనది' అని చెప్పారు. అందుకే బీఆర్ఎస్ పార్టీని కచ్చితంగా కాపాడుకోవాలి, రక్షించుకోవాలి, దానిని బతికించుకోవాలి.. అని పిలుపునిచ్చారు. దానిని బతికించుకుంటే అది మనలను బతికిస్తదని చెప్పారు. బీఆర్ఎస్‌ను కనుక మనం చంపేసి, కాలుష్యాన్ని పీలిస్తే అది మనలనే చంపేస్తదని హెచ్చరించారు. రాష్ట్ర సాధన కోసం ఏర్పాటై అనేక ఆటుపోట్లకు గురై, అనేక అవమానాలకు గురై, ఇంత సుదీర్ఘకాలం మనగలిగిన పార్టీ దేశంలో బీఆర్ఎస్ ఒక్కటేనని గుర్తుచేశారు.





సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC లక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.30,9.30
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.25,12.55,3.25,8.30,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.05,1.55,7.40,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.00,7.40,10.30
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.25,2.20,5.10,8.00,10.50
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.10,2.00,4.50,7.40,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,1.50,4.40,7.30,10.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.30,2.20,5.10,8.00,10.50
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.00,1.50,5.00,7.40,10.50
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.20
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00,1.50,7.40,10.30
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 11.10,2.00,7.10,10.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.10,2.00,8.10,11.00
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.25,12.55,3.25,8.30,11.00
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.30,2.20,5.10,8.00,10.50
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 11.30,2.20,5.10,8.00,10.50
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,2.20,5.10,8.00,10.50
Cinépolis సుధ - శాలిబండ 12.00,2.50,5.40,8.30,11.20
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి 10.30,11.30,1.20,2.20,4.10,5.10,7.00,8.00,9.50,10.50
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,2.00,4.50,7.40,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.30,2.20,5.10,8.00,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00,1.55,7.40,10.30
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 11.30,2.20,5.10,8.00,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,2.10,5.00,7.50,10.40
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.30,5.20,8.10,11.00
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.40,2.30,5.20,8.10,11.00
మిరజ్ సినిమాస్ - చందానగర్ 11.40,2.30,5.20,8.10,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,1.50,4.40,7.30,10.20
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00,1.50,4.40,7.30,10.20
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.00,1.00,4.00,7.00,10.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.35,1.05,4.30,7.20,10.30
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,1.55,4.55,7.55,10.55
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,4.30,7.25,10.20
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.10,2.00,4.50,7.40,10.40
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.45PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00,1.50,4.40,7.30,10.20
SHAH షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.00,6.00,9.00
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,4.30,7.30,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.45,5.15,8.00,10.55
ASIAN cine mart సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.20
JP జెపి ఎ/సి - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
ముక్తా సెన్సేషన్ - ఖైరతాబాద్ 11.30,7.00,10.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
బిఆర్‌హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విఎల్‌యస్ శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00